




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

ఆత్మజ్ఞానం లేని మానవులు పరిమళం లేని పుష్పాలు.

పరిమళం అనేది ఒక పుష్పం యొక్క ఆరా . ఆ పరిమళం ఎంత దూరం విస్తరించి ఉంటుందో అంత మహత్తు ఆ పుష్పానికి ఉందన్నమాట.

నీ ఆరా ఎంత దూరం విస్తరించి ఉంటుందో అంత శక్తి, జ్ఞానం, చైతన్యం నీకు ఉందన్నమాట.

➡ శక్తి అన్నది జ్ఞానం వల్లనే విజృంభిస్తుంది.

➡ జ్ఞానం... స్వాధ్యాయం వల్లనే వ్యాప్తం అవుతుంది.

➡ చైతన్యం... సజ్జన సాంగత్యం వల్లనే విస్తృతమౌతుంది.




ఏ మనిషిలో ధ్యాన-స్వాధ్యాయ-సజ్జన సాంగత్యాల ద్వారా శక్తి-జ్ఞానం-చైతన్యం అన్నవి విస్తరించి ఉంటాయో, ఆ మనిషి బ్రహ్మాండమైన పరిమళ సహితుడైన పుష్పం అవుతాడు. ఆ పరిమళం సమస్త సృష్టినే ముంచేస్తుంది.